



జ్ఞాన యోగం


విచారణ

స్వానుభవము








సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

నన్ను "నేను" చేరుకోవటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2020050018836

గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు.

SaiRealAttitudeManagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయి నాథ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీ

గురుదత్తాత్రేయప్రసన్న.

స్వానుభవము.

పూర్వ భాగము.

భక్తశిఖామణులారా,

శ్రీమదఖిలాండకోటి బ్రహ్మాండనాయకునిచే సృజింపబడిన యీప్రపంచమందలి సమస్త మతావలంబులు నేసాధనములచేతను దమకనుభవవేద్యంబులుగానివిషయములగూర్చి కేవలపరవాక్యమునే పరమప్రమాణంబుగా గైకొని విశ్వాసముతో వర్తించుచుండుట సర్వులకుగోచరంబె. "యాదృశీభావనాయత్ర సిద్ధిర్భవతితాదృశీ" ఎవరెటుల భావింతురో వారికటులనే సిద్ధించునను ఆర్యోక్తి ననుసరించి దృఢవిశ్వా

సముతో జేయుకార్యము తప్పకసఫలమగునని భారతమందలి ఏకలవ్యుని చరిత్రము బోధించుచున్నది. అటుల మీరును నన్నొక పెద్దగా గ్రహించి కొంత కాలమునుండి ఐహికాముష్మిక పరమసుఖాపేక్షులతో నన్నాశ్రయించి నేజెప్పినదానిలో మీచేత నైనంతవరకు కర్మయోగ జ్ఞానమార్గముల వర్తించిన మీభక్తి విశ్వాసములకు నేను మిగులసంతసించి మీకోరిక చొప్పున నింతవరకు నాకు గలిగిన అనుభవమును ధృఢనమ్మకమును మీకు బోధించి లోకవాసనను వదల దలంచితిని. ఈవృత్తాంతమంతయు మీకు వేర్వేర దెలుపుట కష్టసాధ్యమనియు మీకువలె నితరులకుగూడ నుపయోగపడ గలదనియు నిశ్చయించి లిఖితరూపమున వెలుపబూనితిని.

ప్రతిజీవుడును పూర్వజన్మమున జేసిన పుణ్యపాపమిశ్రిత కర్మఫలముచేత బొందినయీమనుష్యజన్మమునో మరల నట్టి పుణ్య పాప కర్మములనే జేయుట స్వభావమగుటవలన నేనును అట్టివాడనని వేరుజెప్పనేల. ఏపుణ్య కర్మ ఫలముయొక్క బలముచేతనో బాల్యమునుండియు పరోపకారబుద్ధియు సంశయ రాహిత్యమయిన మూఢనమ్మకమును నాకుగలవు. అవియే నన్నింతవరకు బాగుచేసినవని నానమ్మకము. అటులనే ఏపాప కర్మఫలబలముచేతనో విషయాసక్తియు, వేదశాస్త్రాభ్యాస పూర్వకమయిన ఆశ్రమోచిత కర్మాచరణ శూన్యతయు, నా శీఘ్రజ్ఞానసంపాదనమునకు ప్రతిబంధకములయినవని నానిశ్చ

యము. ఇట్లుభయసాధక బాధకములచేత నిరోధింపబడిన నన్ని యజ్ఞానసాగరమునుండి దరిజేర్చుటకు హేతుభూతములైన ముఖ్యసాధనములనిందు సంగ్రహముగ దెలిపెదను. (1) పరోపకారము (2) సజ్జనసేవ (3) తీర్థాటనము (4) దేవతోపాసన (5) యోగాభ్యాసము (6) దినచర్యపరిశీలనము (7) నిర్మమత్వము (8) వేదాంతసార గ్రహణము అను యీ అష్టైశ్వర్యములు నన్ను బొంది బ్రహ్మానందునిగ జేసినవి.

1. పరోపకారము.

తనయొక్క తను మన ధనములకు గష్టనష్టములు గలిగినను సంతోషముతో సహించి మిగుల నుత్సాహముతో లోకానుగ్రహార్థమై చేయునుపకారమే ముఖ్యోపకారమనియు నట్లాచరించిన దధీచి, బుద్ధుడు, శంకరభగవత్పాదాచార్యస్వామి, ఏసుక్రీస్తు మున్నగువారలు శాశ్వత కీర్తులాయిరనియు నాబాల్యమున మంచిబోధకులనందరు మతాంతరులు చెప్పినవాక్యము మనసున బాగుగనాటుకొని నాకుకీర్తిగాలదా యటులనే పాటుపడవలయునని పుట్టిన కుతూహల చింతవరకును జెడక నానాటికభివృద్ధినొందుటచేత నేనెట్టికష్టనష్టముల నైనను సహించి నిరంతర సంచారముచేయుచు, సన్మతవ్యాపనమునకై నాకు కీర్తిగాలది సద్బోధచేసి లోకాంతేనని ధర్మ కార్యముల జేయించగలిగితిని.

స్నానపానములు జేయుటచేతను, స్థాపించినమూర్తుల మనము పూజించుటచేతను, సకల పాప విముక్తియగునని బోధించెడి శాస్త్రములందు సంపూర్ణవిశ్వాసము గలిగి నేటివరకు శిష్టు లాచరించుచున్నటుల నేనును ఆసేతు శీతాచల పర్యంతమును ద్వారక మొదలు జగన్నాథమువరకును గల కర్మభూమి నంతయు నావిధురాశ్రమమున సంచరించుచు సుగ్గమండలి సహస్రపుణ్యక్షేత్రములలో నామాతాపిత్రాది బంధువర్గము నుద్దేశించి తీర్థశ్రాద్ధములు యథాశక్తిగ జరిపి పితృఋణ విముక్తి నొందితినని నమ్మి సంతసించితిని. అదియటుండ తీర్థా టనమునకు నాకు గలిగిన లాభముల యిందు గొంతదెలిపెదను.

(1) స్వదేశమును విడుచుటచేత స్వకీయమయిన దేశ, బంధు, గృహాదులయందలి మమకారము తగ్గుటయు, అపరిచితదేశములందు సంచరించుటచేత, ధన, అధికార జనితములయిన అహంకారములు క్షీణించుటయు, క్షుత్పిపాసా శయనాదులయందు సహనము గలుగుటయు స్వానుభవైక ప్రథమ లాభము.

(2) కూపస్థ మండూకమువలె దనకంటె శ్రేష్ఠు లేవిషయమున లేరనుదురూహ నశించి ప్రపంచమందు గ్రాహించదగిన విషయములనేకములున్నవని తెలిసికొని వాటికై ప్రయత్నించుట రెండవలాభము.

(3) పుణ్యక్షేత్రముల జెక్కండ్రు వర్ణాశ్రమోచిత నిత్యనైమిత్తికాది కృత్యముల సకాలమందు జేయుటను కండ్లా రజూచి తానును అటు లాచరింపవలయుననెడి కుతూహలము పుట్టి యా సత్కార్యములందు బ్రవర్తించుట మూడవ లాభము.

(4) అట్టి సత్కర్మాచరణమువలన గొంతపాపక్షయ మై సజ్జన సహవాసమునందును, సద్విషయ ప్రవర్తనము నందును బుద్ధి ప్రవేశించుట నాలుగవ లాభము.

ఈ పైనాలుగు లాభములను గలిగించు తీర్థాటనము వలన చిరకాలము గురుసన్నిధానముననుండిసంపాదించు విద్య వలన పొందగల లాభముల నన్నిటిని అతిశీఘ్రకాలములో మాధూకరీవృత్తివలె ననాయాసముగ నొందగలిగితిని. ఈ తీర్థాటనములో మార్గమందు దటస్థించిన సత్పురుషుల దర్శన, సేవన, సహవాస సంభాషణములచేత ననేకములైన బ్రహ్మవిద్యా రహస్యముల సునాయాసముగ దెలిసికొంటిని.

4. దైవోపాసన.

మనము కించిద్జ్ఞులమనియు పరమాత్మ యొక్కండే సర్వజ్ఞుండనియు వాని నాశ్రయించినగాని మన మిహలోక సుఖముల ననుభవించి యజ్ఞానము నెడబాసి ముక్తినొంద

గాలమనియు నెల్లరకు స్పష్టంబె. భగవంతు డొక్కండై నను దేశ, కాల, అవస్థా అవసరభేదములచేత ననేక నామరూప ములతో నవతరించి ఆయాకృత్యముల నెరవేర్చినటుల మన శాస్త్రములే సాక్ష్యమిచ్చుచున్నవి. అట్టి అవతారములన్నియు భగవదంశములే యగుటచేత నభేదమనెడి విషయము నిర్వి వాదాంశమయినను ప్రతిజీవుడును బూర్వజన్మమున నుపా సించిన, నమ్మిన, వినిన వాసనలననుసరించియు నీజన్మమున బెక్కండ్రాచరించుటను జూచియు, నాయా నామరూపములు గల దైవమునే యారాధించుబుద్ధిపుట్టి యుపాసించుచుండును. కనుక శిష్యులయొక్క సద్వాసనల ననుసరించియు ఆయుపా సనవలన శీఘ్రకాలమున నిష్టార్థసిద్ధి నొందుటకయి సిద్ధారి చక్రము ననుసరించియు వీలుగలవరకు సుసిద్ధదేవతోపాసననే శిష్యుల కుపదేశించుట గురువునకు కర్తవ్యము. ఒకవేళ శిష్యునకు పెక్కునామరూపములుగల అనేకదేవతారాధనల యందభిరుచి యుండెనేని అటులుపాసించుటవలన ననేకబాధ కములున్నవని దెలియజెప్పుట గురువునకు ముఖ్యకర్తవ్యము. ఈవిషయమున నాయనుభవము నిందు దెలిపెదను. నేను ఆస్తికులును దైవభక్తులునగు సద్వంశమున జన్మించుటచేతను వేదచోదిత సత్కర్మాచరణ ప్రవరులచే బాల్యమునుండియు శిక్షింపబడుటచేతను, నాపూర్వజన్మ వాసనలు ప్రబలి దైవో పాసనలయందు ఆసక్తిగలిగియుంచి యెవరేయుపాసన జేయు

చున్నను వారింజూచి వారివలన నాయుపాసనావిధి నుపదేశ మునుబొంది జపించుచుంటిని. అందువలన బాల్యమునుండియే గాయత్రి, శివపంచాక్షరి, రామషడక్షరి, బాలషడక్షరి,నారాయణాష్టాక్షరి, వాసుదేవ ద్వాదశాక్షరి, హనుమద్ద్వాదశాక్షరి, నృసింహాష్టాక్షరి, శ్రీపంచదశి మొదలగనేకమంత్రముల నుపదేశమునుపొంది జపించుచుంటినిగాని పరమార్థకృత్యముల కేర్పరచుకొనిన కొద్దికాలములో ప్రపంచవిషయములనే గోరుచుండెడి చంచలస్వభావముగల చిత్తముతో నీపలువిధములయిన జపముల జేయుటచేత నాకంతగా లాభమేమియు గనుపింపకున్నను పెద్దలవలన గ్రహించిన మంత్రములను విడనాడిన పాపము ఘటించుననుభీతితో నట్లే జపించుచుంటిని. ఇట్లుండ దైవానుగ్రహంబున నొక గౌడ యతీశ్వరుడు బెజవాడకు విజయముచేసి సరియైన మార్గముగానక తత్తరపడుచున్న పాంధునివలె చింతించుచున్న నన్ను జేరదీసి యిట్లని బోధించెను.

భగవంతు డొక్కండా లేక పలువురా యని నన్ను బ్రశ్నించెను. ఒక్కండే భగవంతుడని నేజెప్పితిని. ఆభగవంతుని గుణము లేవని నన్ను మరల బ్రశ్నచేసెను. సర్వజ్ఞత్వ, సర్వేశ్వరత్వ, సర్వాంతర్యామిత్వాది గుణంబులని నేజెప్పితిని. అట్టి భగవంతుండు నీవిపు డుపాసించు వివిధనామరూపములు గల పెక్కండ్రలో నెవరని దిరుగ బ్రశ్నించెను. అందరు నట్టి

హారనియే బలికితిని. ఒక్కండని చెప్పి పెక్కండ్రజూపుట విరుద్ధమనియు, వీరందరు సర్వజ్ఞత్వాది గుణములు గలవారయిన యెడల నిందరి నుపాసించుట అనవసరమనియు దెలుప నందుపైన సమాధానము జెప్పజాలక నిరుత్తరుండనయితిని. పిమ్మట నాయజ్ఞానము నెడబాపి సులభమార్గమును జూపింప దలంపుతో నామహాసియుండిట్లని బోధించెను. ఒకవృక్షమునుండి మఱియొక వృక్షముమీఁదికి నిప్పుడియోజనముగ నెగురుచుండు మర్కటమునకు వృథాశ్రమయోగాని లాభమేమియు లేనట్లుల చంచల స్వభావముగల చిత్తముతో ననేక నామరూపములు గల దైవము ననేక భావనలతో నుపాసించుట వృథా కాలహరణమేగాని ఫలమంతగా లేదనియు, తనకిష్టమయిన నామరూపముగల యొకదైవమునే అవకాశమున్నంతవరకు నేకాంతమున ధ్యానించుట, తన్మంత్రమును జపించుట, సర్వదా తన్నామమును స్మరించుట, తచ్చరిత్రమును పఠించుట, తద్రూపమును వీక్షించుటవలన శీఘ్రకాలములో ఫలప్రదమగునని యు, నితర దేవతాద్వేషములేకుండ నొక్క దైవమును మాత్రమే నారాధించుట కర్తవ్యమనియు సూచనజేసిరి. ఒక్క నామరూపముగల దైవమునే యారాధింప బూనినచో నితర నామరూపముల మీఁదను, తదుపాసకులమీఁదను తప్పక ద్వేషబుద్ధి గలుగునని నేజెప్పిన అజ్ఞానవాక్యమునకు నపహసించి యిట్లని బోధించిరి. నీవలె అజ్ఞానవిశేషముచేత నితరదేవతా

ద్వేషము కొందరికి పుట్టిన బుట్టవచ్చునుగాని అది సహేతు కగముకాదు. ఏలయన:—లోకమునందు బ్రసిద్ధమైన ప్రకృతి పురుషులలో బ్రకృతి స్వతంత్రముగాక పురుషాధీనమనియు, పురుషుడు వ్యవహార దక్షుండనియు, నందువలన బ్రకృతి పురు షునిలో నంతర్భావముగనే నుండుననియు, నందుచే బురుషుడే ముఖ్యోపాస్యుడనియు, నట్టిపురుషుడు బ్రహ్మ విష్ణు శివస్వరూ పములచే వ్యవహరింపబడుచున్నాడనియు, వీరిలో నెవరినుపా సించినను తక్కినవారియందును తదుపాసకులయందును ద్వేష బుద్ధి గలుగుట న్యాయవిరుద్ధమనియు సప్రమాణములతో బోధించిరి. అయినను బ్రమాదవశమున ద్వేషబుద్ధిగలుగనచ్చు నని సంశయముతో బలికితిని. నాబుద్ధిమాంద్యమున కమ్మహా నీయుండు మిగుల సచ్చెరువొంది ప్రమాదవశమునగూడ నట్టి ద్వేషబుద్ధి కవకాశము లేకుండ బ్రిమూర్త్యాత్మకుండగు దైవము నే యుపాసింపుమని జెప్పిరి. అంతట బ్రిమూర్త్యాత్మకుండగు దైవమెవరనియు, నారిచరిత్రమెట్టిదనియు, నాయుపాసన ననుగ్రహింపుమనియు నే సవినయముగ బ్రార్థింప దయాసము ద్రుండగు నాయలిపుంగవుండు శ్రీదత్తాత్రేయచరిత్రమును దెలిపి నామంత్రము నుపదేశించి జనెను. అప్పటినుండియు నామనం బాదత్తాత్రేయ పాదారవిందములందే నిలిచి అన్యదేవతోపా సనలన్నిటిని దత్స్వరూపముగ భావించి విరమించితిని.

ప్రకృతమున వేదవేదాంగాది సమస్త విద్యలబాగుగా

•నభ్యసించి కల్పవృక్షముబోలె పండిత పామరుల కందఱకు గోర్కెలదీర్చుచు స్వాశ్రమోచిత కర్మానుష్ఠానముల యథావిధిగ జరుపుచు లోక విఖ్యాతిగాంచుచున్న మహారాష్ట్ర దేశస్థులగు శ్రీమత్పరమహంస పరివ్రాజకాచార్యవర్యులగు శ్రీశ్రీ వాసుదేవానంద సరస్వతీ స్వాములవారిని నే దర్శించిన పిమ్మట "జ్ఞానీజ్ఞానఫలం వేత్తి యోగీయోగఫలంతథా। జ్ఞానయోగఫలం వేత్తి దత్తాత్రేయపరాయణాః" అను ఆర్యోక్తిచొప్పున శ్రీదత్తాత్రేయోపాసనవలన యోగజ్ఞానముల రెంటిని శీఘ్రకాలములో పొందవచ్చుననెడి నమ్మకము దృఢపడి వారియనుగ్రహమునకు పాత్రుండనై వారివలన యోగజ్ఞానములందలి పెక్కురహస్యముల దెలిసికొంటిని.

మన అష్టమత పురాణకర్తయగు శ్రీవేదవ్యాసులు నిర్గుణుండగు పరమాత్మ లోకానుగ్రహార్థమయి సగుణముగ అనేక రూపములతో నవతరించెనని పురాణములందెల్లెడల ఘంటాపథముగ నొక్కిచెప్పుచు మనుజులకు బూర్వజన్మవాసనయా గలిగిన దైవభక్తి మిగుల దృఢపడుటకయి ఆయాదేవతా చరిత్రములను దెలుపునపుడు ఆదైవోత్కర్షతను ప్రతిపాదించుచు వచ్చిరని నిష్పక్షపాతబుద్ధితో నాలోచించిన వారెల్లరు నొప్పుకొనెదరు. కాబట్టి ఏదేవతోపాసనను జేసినను ఏకాంతమున నాదేవతాధ్యానముచేయుచు, ఆదైవమంత్రమును జపించుచు, అదైవనామమును సర్వదాస్మరించుచు,

అద్వైత చరిత్రమును పఠించుచు, అద్వైతవిగ్రహమును పూజించుచు, అద్వైత పమును దర్శించుచునుండిన శీఘ్రముగ ఫలప్రదమగునని నానిశ్చితాభిప్రాయము.

5. యోగాభ్యాసము.

ఈశాస్త్రము తక్కిన శాస్త్రములతోపాటుగ వర్తమానకాలమున నంతగా ప్రచారము లేకుండుటచేత నీశాస్త్రము ముముక్షులకెల్లరకు నవసరమా! కాదా! అనెడి విషయమును గొంత విమర్శింప నవసరమేర్పడుచున్నది. 'జ్ఞానాదేవతుకైవల్యం' అనుటచేత ముక్తిజ్ఞానమువలననే గలుగును. అట్టిజ్ఞానము వేదాంతశాస్త్ర శ్రవణ మనన నిధిధ్యాసనలచేత గలుగును. అట్టి నిధిధ్యాసమునకు 'నష్టేపూర్వవికల్పేతు। యావదన్యస్యనోదయః। నిర్వికల్పక చైతన్యం। స్పష్టంతావద్విభాసతే' అనునటులచిత్తవృత్తి నిరోధమైనపుడే బ్రహ్మసాక్షాత్కారమగును. అట్టిచిత్తవృత్తి నిరోధమునకు 'యోగశ్చిత్తవృత్తి నిరోధః' అనుటచేత యోగాభ్యాస మవసరమగును. అట్టి యోగాభ్యాసమునందు 'చలేవాతం చలేచిత్తం నిశ్చలంనిశ్చలోభవేత్। యోగీస్థాణుత్వమాప్నోతి తతోవాయుం నిరోధయేత్॥' అనుటచేత చిత్తనిరోధమునకు రేచక పూరకములతో గూడిన వాయునిరోధముచేసిన కేవలకుంభక ప్రాణాయామ సిద్ధిగలుగునని నిశ్చయింపబడినది. ఇటుల ముక్తికి యోగా

భ్యాసము సాక్షాత్సాధనముగాకున్నను పరంపరా సాధనముగ బరిగణింపబడినను యీయోగాభ్యాస మిపుడంతగా ముముక్షువులచేత ననుష్ఠింపబడకపోవుటకు గారణము నూహింతము. ఈకలిమాహాత్మ్యముచేత నిక్కాలంబున బెక్కండ్రు జీవనోపాధికై వేదశాస్త్రముల నభ్యసించుటచేతను, మోక్షశాస్త్రమగు వేదాంతశాస్త్రము నభ్యసించువారలు ప్రాయశఃవయోవృద్ధులగుటచేతను, కొందరు యౌవనావస్థయందభ్యసించినను యీయోగాభ్యాస కాలమందయినను తదభ్యాసమున కవసరమగు జిహ్వోపస్థాపరిత్యాగము చేయునంతటి శమదమములు లేనివారగుటచేతను, యీయోగవిద్య నశించుచున్నదని చెప్పనొప్పును.

మరియు పండితులు తామభ్యసించని యోగవిద్యయొక్క ప్రాముఖ్యతను ప్రతిపాదించిన దమకు గౌరవహాని యగునను దలంపుతో, నక్క తనకందని ద్రాక్షపండ్లను నిందించిన విధమున యోగవిద్యను నిరాకరించిన యిప్పటివేదాంతులలో బెక్కండ్రు కేవల వేదాంతశాస్త్ర శ్రవణముచేతను ఆగ్రంథములను పునఃపునః పఠనరూపమయిన మననముచేతను, చిత్తైకాగ్రతలేని చింతనమనే నిధిధ్యాసనచేతను అపరోక్ష జ్ఞానసిద్ధి యగునని బోధించుచున్నారు. వారియుద్దేశ్యప్రకారము చేయు శ్రవణ మనన నిధిధ్యాసనలవలన పరోక్షజ్ఞానసిద్ధి గలిగిన గలుగవచ్చును. చిత్తైకాగ్రతతో జేయు నిధిధ్యాసనమె అపరోక్ష

జ్ఞానమిచ్చునని శాస్త్రము లుద్ఘోషించుచున్నవి. అనుభవజ్ఞులు సాక్ష్య మిచ్చుచున్నారు. ఈయోగవిద్య నీదేశపండితులాదరముతో నభ్యసించి, యందలి లాభముల నొందకున్నను నిజమయిన విరాగులగు ఔత్తరీయ బావాజీలలో కొందరయిన నిప్పటికిని యీయోగమం దభిరుచిగలిగి కొంతవరకభ్యసించి యున్నారు. అట్టివారిలో శ్రేష్ఠులగు బొంబయి యిలాకా అహమ్మదు నగరు జిల్లాలోచేరిన రాహూరి గ్రామ నివాసులగు నారాయణదాసు బావాజీగారివద్ద నీయాశ్రమమున గొంత కాలముండి యోగమును గొంతవరకభ్యసించి యందలి లాభముల నిప్పటికిని పొందుచున్నాడను.

ఈయోగ శాస్త్రమందు జెప్పబడిన అణిమాదిసిద్ధుల నొందిన వారెచటనైనగలరాయని పెక్కండ్రు ప్రశ్నింతురు. సిద్ధుల నన్నిటిని బూర్ణముగ నొందినవారి నేజూచి యుండకున్నను కొన్నిటినిమాత్రము కొంతవరకు సాధించినవారు గలరని నొక్కి చెప్పగలను. మరియు యోగాంగమయిన ప్రాణాయామమువలనను, తత్పూర్వ కృత్యములైన ధౌతి, బస్తి, నేతి, నౌలి, వజ్రోళి, త్రాటకములనెడి షట్క్రియలవలనను, ఆహార విహారాది నియమములులేక దేహమందు గలిగే వాత పిత్త శ్లేష్మాధిక్యములచేత సంభవించు సమస్త వ్యాధులును ఔషధసేవలేకయే నశించును. ఇందువలన శరీరారోగ్యాభిలాషులకును, ధ్యానాసక్తచిత్తులకును యోగాభ్యాసమవసరమని

నానిశ్చితాభిప్రాయము. ఈయోగవిషయమును విపులముగ దెలియ గోరువారిదివరకు నాచేరచియింపబడిన యోగఫల ప్రదర్శిని, యోగాభ్యాసదర్పణము అను గ్రంథములను జదువ వలయును.

6. దినచర్య పరిశీలనము.

ప్రతిమానవుఁడును దా జేయవలసిన సుకృతములను, విడువవలసిన దుష్కృతములను, శాస్త్రములచేతను, గురువుల చేతను పలుమారు బోధింపబడుచున్నను అజ్ఞానవిశేషముచేత దరుచుగ విధ్యుక్తమైన సుకృతము లాచరించక దుష్కృతములనే జేయుట దటస్థించుచున్నది. ఎప్పటికయిన దుష్కర్మముల విడనాడి సత్కర్మముల జేసినగాని భగవదనుగ్రహమునకు బాత్రుడు కాజాలఁడు. కావున విధ్యుక్త కర్మముల జేయుటయందును నిషిద్ధకర్మముల విడుచుటయందును స్వకీయ పురుష ప్రయత్నము మిక్కిలి యవసరమగుచున్నది. ఈవిషయమున సులభోపాయమును దెలిపెదను.

ప్రతివారును నిత్యము నిద్రలేచినదిమొదలు మరల పరుండువరకు దా జేసినకృత్యములన్నిటిని, నందులకై వినియోగపరిచిన కాలపరిమాణములను వివరముగ దెలియునట్లు నొక కాగితముపైన వ్రాయుచుండవలయును. ఈకాగితమును దా నిద్రించబోవునపుడు చదివి నాటిదినమున దానాచరించిన

కృత్యములలో సత్కర్మము లెవ్వియో, దుష్కర్మము లెవ్వియో, అసత్కార్యాచరణమున కెంతకాలము వినియోగపడెనో, దుష్కార్యాచరణమున కెంతకాలమువృథాపుచ్చబడెనో యనివిమర్శించి తా జేసిన సత్కార్యాచరణమునకు దృప్తియు, దుష్కార్యాచరణమునకు పశ్చాత్తాపమును పొంది మఱుదినమున నంత పశ్చాత్తాపమున కవకాశమివ్వకుండా సత్కర్మములనే జేయుటకు ప్రయత్నించవలయును. ఈతీరున నొక సంవత్సరము వరకు దన నిత్యచర్యను విమర్శించుకొనుచుండిన చో దుష్కర్మముల విడనాడి సత్కర్మములనే జేయ సమర్థుడగును.

మనము నిత్యమాచరించు కృత్యములు శారీరక, ప్రాపంచిక, పారమార్థికములని మూడువిధములుగ నుండును. అందు ఆహార, నిద్ర, సంగమ, ఆరోగ్యములనుగూర్చి చేయు కృత్యములు శారీరకకృత్యములనబడును. కామ, క్రోధ, లోభ భయ శోకాదులవిడనాడి తనకును తననేనమ్మి ఆశ్రయించిన వారికిని జీవనము జరుగుటకై చేయబడు తన వర్ణాశ్రమోచితమయిన కృత్యములను ప్రాపంచిక కృత్యములనబడును. శరీరముచే జేయబడు పూజానుష్ఠానములును, వాక్కుచేజేయబడు శాస్త్రాభ్యాస పారాయణములును, మనసుచే జేయబడు ధ్యానసమాధులును పారమార్థిక కృత్యములనబడును. కాబట్టి పైనుదహరించిన శారీరక, ప్రాపంచిక, పారమార్థిక కృత్యము

లలో నెంతెంతకాలము గడుపుచున్నది విమర్శించి వీలుగల వరకు పారమార్థిక కృత్యములందె క్కువకాలముగడుప బ్రయత్నించుట ముముక్షువునకు గర్తవ్యము. ఈవిషయమును విపులముగ దెలియగోరువారు నాచే రచింపబడిన స్వబోధ దర్పణము (Self Instructor Form) ను చదువుకొన వలయును.

7. నిర్మమత్వము.

జ్ఞానసాధనమైన వేదాంతశాస్త్రాభ్యాసము నపేక్షించు ముముక్షువున కవసరమైన సాధన చతుష్టయ సంపత్తిలోఁ చేరిన శమాది షట్కములో నుపరతి చెప్పియుండుటచేతను, అట్టి యుపరతి రూపవైరాగ్యమునకు "నిర్మమత్వం విరాగాయ వైరాగ్యాత్ యోగసంగతిః యోగాచ్ఛజాయతే జ్ఞానం జ్ఞానాన్ముక్తిః ప్రజాయతే" అనినందున నిర్మమత్వమే ప్రథమ సాధనమై ముక్తికి మూలకారణమగుటచేతను, అమృతత్వమనెడి మోక్షము కర్మలచేతగాని, పుత్రపౌత్రాది సంపదచేతగాని, ధనమూలమైన దానాదులచేతగాని లభించక యొక్క త్యాగమువలననే లభించునని చెప్పుటచేతను, అట్టి త్యాగము నిర్మమత్వము వినాలభించక పోవుటచేతను, "ద్వేపదేబంధమోక్షాయ నిర్మమేతి మమేతిచ। మమేతి బధ్యతేజంతుర్నిర్మమేతి విముచ్యతే" అనుటవలన ముక్తికి నిర్మమత్వమే ముఖ్యకారణమగుటచేతను, నిర్మమత్వమును సా

ధించుట ముముక్షువునకు ముఖ్యకర్తవ్యమని నిశ్చయించి యీ
విషయమునుగూర్చి కొంత సంగ్రహముగ దెలిపెదను. ఈ
ప్రపంచమం దెన్నివిద్యలనైన నేరువవచ్చును. ఎంతధనము
నైన సంపాదింపవచ్చును. ఎంతకీర్తినైన పొందవచ్చును.
కాని ప్రపంచ విషయములందలి మమకారమును మాత్రము
వదలుట బహుకష్టము. అందువలననే పెక్కండ్రు సన్యాసు
లు, పలువురు విద్వాంసులు, అనేకులు వయోవృద్ధులు వై
రాగ్యమునొందజాలక మోహసాగరమునబడి దరిగానక తల్లడి
ల్లుచుండగా విద్యాగంధములేక సకలసంపత్తులు గలిగిన పామ
రులగూర్చి వేరుగ జెప్పనేల. ఈవైరాగ్య మనునది ప్రతిమా
నవునికి శునకాదులకువలె కాలానుగుణ్యముగ తారతమ్యభేద
ములతో బుట్టి నశించుచుండును. దీనినే పురాణ, ప్రసూతి, శ్మ
శానవైరాగ్యములని పెద్దలపహసింతురు. కావున నిజమైన
పరమ వైరాగ్యమన నెట్టిదో విచారింతము. ప్రారబ్ధక్షయ ప
ర్యంతము నీశరీరమువలన ముఖ్యప్రయోజనము బ్రహ్మవిచార
మేయని నిశ్చయించి తచ్ఛరీరధారణమునకై మిక్కిలి అవసర
మైన క్షుత్పిపాసల కెంతమాత్ర మన్నపానములత్యావశ్యకమో
అంతమాత్ర మప్పటికప్పుడు సంపాదించుటయందు మాత్రము
ప్రవృత్తిగలిగి తదితర విషయముల నన్నిటిని త్రికరణశుద్ధిగా
విడనాడుట పరమవైరాగ్యమని నైమిశారణ్యమునందొకముని
పుంగవుడు నాకు బోధించెను. అప్పటినుండియు నాకా యు

త్కృష్టపదవి ఎట్లు సిద్ధించునని చింతించుచుంటిని. కొంతకాల
ము గడచిన పిదప కురుక్షేత్రమునందొక అనుభవైకవేద్యుడ
గు బావాజీ నాపూర్వపుణ్యవశమున దటస్థించి నాకీవిషయ
మున మార్గదర్శియై యిట్లనిబోధించెను. సర్వదావస్తుసన్ని
కర్షచేత మమకారము పుట్టి హెచ్చుచుండుటవలన ముము
క్షువునకు జ్ఞాతచరదేశమైన స్వదేశమును విడనాడుట కర్త
వ్యమని శాస్త్రములు దెలుపుచున్నవి. పదార్థములు దూర
మైన పిదప నాపదార్థములందలి మమకారము పూర్వమువలె
బలిష్ఠముకాక వాసనామాత్రముగానుండును. ఆపదార్థవాసన
నశించుటకు భగవధ్యానమే ముఖ్యసాధనము. గ్రామమువిడ
చి గ్రామాంతరము వెళ్ళువానికి వెనుకగ్రామముదూరమై ముం
దుగ్రామము సమీపించునటుల భగవధ్యానమెచ్చినకొలది ప
దార్థవాసన తగ్గినశించును. ఇటుల భగవద్ధ్యానాభ్యాసమును
బాగుగ చేసినచో ప్రథమమున నటుడు తనశిరముపై నుండెడి
ఘటములవొంతరయందును వీక్షకులయందును సమలక్ష్యముం
చి ద్రవ్యసంపాదన చేయునటుల ముముక్షువును భగవద్ధ్యాన
మును జేయుచు తన గృహకృత్యములనుగూడ మెలకువతో నె
రవేర్చుకొనుచుండును. అనంతరమున భగవధ్యానాసక్తి హె
చ్చినకొలది జారస్త్రీ తనలక్ష్యమును విటునియందునుంచి కర్త
వ్యగృహకృత్యములందంతగా ప్రేమయుంచక వర్తించినటుల
నీముముక్షువున్ను సర్వదాభగవద్ధ్యానమందే చిత్తముంచి తదితర

వ్యవహారములను ప్రేమరహితముగ విధిలేక చేయుచుండును. అటుపైన క్రమశః అప్రియపదార్థములను విడనాడి ప్రియపదార్థానుభవమునకే ప్రయత్నించుట సహజమైనటుల ముముక్షువును నిస్సారమైన ప్రపంచ విషయముల విడనాడి పరమాత్మధ్యానమే చేయ ప్రారంభించును. ఈతీరున మమకారశూన్యుడైన పిదప తన శరీరధారణ కవసరమగు అన్నపానములకు మాత్రమె అప్పటి కపుడు స్వల్పప్రయత్నముచేయుచు, తదితరవిషయములను సుతరాం విడనాడి నివృత్తిసుఖము ననుభవించునని ఆబావాజీ సప్రమాణములతో విరళముగ బోధించెను. అప్పటినుండియు నిర్మమత్వమునకు సాధనమైనభగవధ్యానమునందే యెక్కువప్రేమ పుట్టి సర్వకాల సర్వావస్థలయందు ధ్యానముచేయ ప్రారంభించితిని.

స్వానుభవము

ఉత్తర భాగము.

శ్రీసద్గురుపరబ్రహ్మణేనమః.

8. వేదాంతశాస్త్రవిచారణ.

ఇంతవరకు గ్రంథాపేక్ష లేకుండ పెద్దలసేవచేయుటచేత గలిగిన చిత్తశుద్ధితోఁగూడిన స్వానుభవైక లాభముల దెలిపితిని. ఇక దుఃఖప్రదమగు జన్మము నొందకుండ శాశ్వతసుఖమను మోక్షము నొందుటకు ముఖ్య సాధనమగు జ్ఞాన సంపాదనమున కవసరమైన వేదాంత శాస్త్రశ్రవణావసర మేర్పడినది.

ప్రతిజీవుడును సుఖము నపేక్షించును. దుఃఖమును ద్వేషించును. ఈసుఖాపేక్షయందును దుఃఖధిక్కారమందును చేయు ప్రయత్నము శ్రమసాధ్యమగుటచేత నట్టి శ్రమ జేయుట

కు పూర్వము దా ననుభవింప దలంచిన సుఖమెట్టిదియో, ద్వేషించదలంచిన దుఃఖమెట్టిదియో పరిశీలించుట బుద్ధిమంతునకు గ ర్తవ్యము. కాన సుఖమన నేమి? దుఃఖమన నేమి? ఈ సుఖదుఃఖములు దేనివలన బుట్టును? ఈసుఖదుఃఖము లెంత కాలముండును? ఈసుఖదుఃఖముల ననుభవించు వారెవరు? అని విచారింతము. ప్రియపదార్థానుభవము సుఖమనబడును. ప్రియపదార్థవియోగమును, అప్రియపదార్థానుభవమును దుఃఖమనబడును.

దేశాంతరమందుండిన మిత్రుడు మృతిజెందకున్నను మృతిజెందినటుల వార్త వినినతోడనె దుఃఖము గలుగుటవలనను, మృతిజెందినను ఆవార్త తెలియనంతవరకు క్షేమముగనున్నాడని ఆనందించుటవలనను, యీసుఖదుఃఖములు కార్యాపేక్ష లేక కేవల భావనామాత్రములుగ నున్నవని స్పష్టము. మరియు సి సుఖదుఃఖములు బాహ్యపదార్థముల సంబంధించియుండుననియెదమా ఒకే పదార్థమొకకాలమున సుఖప్రదమై మరియొకకాలమున దుఃఖప్రదమగుచుండుటచేత సుఖదుఃఖములు కేవల బాహ్యపదార్థముల ననుసరించి యుండలేదు. ఇక నింద్రియముల ననుసరించి సుఖదుఃఖములు బుట్టుననియెదమా యింద్రియము లేకరీతిగా నుండినను దేశ, కాల, అవస్థాభేదముల ననుసరించి సుఖదుఃఖములు గలుగుచుండుటచేత సుఖదుఃఖములు కేవలేంద్రియములవలన గలుగుననియు జెప్పకూడదు.

కాబట్టి దేశకాలావస్థాభేదములచే గలుగు మార్పులకు లోబడిన బాహ్యపదార్థముల ననుసరించియు, యింద్రియముల ననుసరించియు, భావనామాత్రములైన అంతఃకరణ వృత్తుల ననుసరించియు సుఖదుఃఖములు పుట్టుచున్నవని చెప్పతగియున్నది. బాహ్యపదార్థములు, యింద్రియములు, అంతఃకరణవృత్తులు దేశకాలావస్థలచే గలిగే మార్పులకు లోబడుటచేత తజ్జనిత సుఖదుఃఖములును మాటిమాటికి మారుచు క్షణభంగురములుగ నున్నవి. కావున నిత్యపదార్థభావనయందు గలిగే సుఖము శాశ్వతమనియు, అట్టి నిత్యపదార్థ వియోగ మెన్నటికి లేకుండుటచేత దుఃఖమే యుండదనియు నిశ్చయమగుచున్నది.

ఇక సుఖదుఃఖముల ననుభవించు వారెవరను విషయములో సూర్యుడు సర్వత్ర సమానముగ ప్రకాశించుచున్నను, జలదర్పణాదులయందు మాత్రము చక్కగ ప్రతిబింబించినటుల, ఆత్మ సర్వవ్యాపకమైనను, అంతఃకరణయందు ప్రతిబింబించినపుడు తోచిన అవిద్యోపాధికుడగు జీవుడు కర్తృత్వభోక్తృత్వా ద్యభిమానవిశిష్టుడై సుఖ దుఃఖముల ననుభవించుచున్నాడు.

ఈపై జెప్పిన సుఖదుఃఖ విచారణచేయుటలో బ్రహ్మ, జీవుడు, బాహ్యపదార్థములు, అంతరింద్రియములు, కర్తృత్వ భోక్తృత్వములు, అవిద్య, మోక్షము మొదలగు విషయము

లదెలిసికొనుట అవసరమగుటచేత నీ యంశములనెల్ల విరళ ముగ దెలిపెడి వేదాంతశాస్త్రమును గురుముఖతః తెలిసికొనుట కవసరమేర్పడుచున్నది. గావున నీ సందర్భమున గురుశిష్యలక్షణముల నించుక దెలిపెదను.

శ్రీ శంకర భగవత్పాదాచార్యులవారు ప్రశ్నోత్తర రత్నమాలలో "అధిగతతత్వః శిష్యహితాయోద్యతస్సతతం" అని గురు లక్షణము దెలిపియుండుటచేత, శాస్త్రోక్తమైనవర్ణాశ్రమాచార సంబంధమైన అనుష్ఠానపరుడుగాక కేవల వేదాంతశాస్త్రబోధనయందు వాక్పటిమ గలిగి ప్రతిఫలాపేక్షతో శిష్యాన్వేషణముచేయువారు గాక స్వానుభవైకవేద్యులై కేవల పరమార్థబుద్ధితో శిష్యుని అజ్ఞాన సంబంధమైన తాపత్రయములను బోగొట్టుటకై సర్వదా యోచించుచుండువారినే గురువుగ గ్రహించి వారిసేవచేసి వారిదయను సంపాదించుకొని వారివలన సంశయములనెల్ల నెడబాపుకొనవలయును. ఇక శిష్యుని లక్షణముల దెలిపెదను.

అగ్నిచే కాలుచున్న యింటిలోనున్న పురుషుడు ప్రయాణయోగ్యములైన తిథివార నక్షత్రముల విచారించక బంధుమిత్రాది పరివారముకొరకును, ధనధాన్యాది పదార్థములకొరకును నిరీక్షించక నెటుల దన ప్రాణసంరక్షణార్థమై అత్యాతురతతో నాయింటినుండి బయలువెడలునో అటులనే

తాపత్రయాగ్ని సంతప్తుండగు ముముక్షువు తన్నివారణార్థః మై అన్నిటిని విడనాడి గురుసాన్నిధ్యమునకు జేరవలయును.

మరియు ఘోరబాటున దారితప్పినపాంథుడు అరణ్యమున బ్రవేశించి వ్యాఘ్రములు వెంబడించి తరుముచుండగా మార్గమములో కృష్ణసర్పముచేత నిరోధింపబడి ముందడుగు సాగక తడబడుచుండగా ధనమపహరింపవచ్చిన చోరులు బాధించుచుండగా నా పాంథు డెట్లుల పరపురుష సహాయము నపేక్షించునో అట్లులనే, తానే బ్రహ్మమని దెలియక అజ్ఞానవశమున దేహాత్మబుద్ధిచేత గలిగిన మోహారణ్యమున బ్రవేశించి దుస్సంకల్పములచే దరుమబడుచు, ధనాదులందలి ఆసక్తి అనే దుష్టాహిచేత నిరోధింపబడి జ్ఞానధనము నపహరించు కామక్రోధాదులచే పీడింపబడుచున్న ముముక్షువు బ్రహ్మనిష్ఠుడగు గురువు నాశ్రయించి జ్ఞానసంరక్షణము చేసికొనవలయును. ఇదియే తీవ్ర మోక్షేచ్ఛ అనబడును. ఇట్టి తీవ్రమోక్షేచ్ఛగలవానినే శిష్యునిగ గ్రహించి వేదాంత బోధచేయుట గురువునకు కర్తవ్యము.

ఈపై నుదహరించిన లక్షణములు గల గురుశిష్యులిద్దరు తటస్థించిన పిమ్మట ఆశిష్యుడు గురుసన్నిధిని సవినయముగ, తన సంశయముల బ్రశ్నరూపముగ అడుగుటయు, శిష్యుని కేవిషయమున సంశయమో ఆవిషయమునుగూర్చియే చక్కగ దె

లియునటుల గురువు బోధించుటయు మిగుల నవసరము గావున నింతటి నుండియు ప్రాయశః శిష్యునకు దోచెడి సంశయములను, గురువు బోధించెడి సమాధానములను స్పష్టముగ దెలియుటకై ప్రశ్నోత్తర మూలముగ దెలుపదలంచితిని.

1 ప్రశ్న:—నాకీ దుఃఖ మెటులగలిగెను? ఎటుల నీ దుఃఖ నివృత్తియై శాశ్వత సుఖ మెప్పుడు గలుగును.

సమాధానము :—నిరపాయకరమును, అచేతనమునగు త్రాటిని మందాంధకారములో జూచి, అపాయకరమునుచేతనమునగు సర్పముగా భ్రమించి భీతినొందినటుల, శరీరత్రయములకంటెను, అవస్థాత్రయములకంటెను, పంచకోశములకంటెను, చతుర్వింశతి తత్వములకంటెను వేరై, అద్వితీయమై నిస్సంగమై- నిర్వికారమైన సచ్చిదానంద స్వరూప పరబ్రహ్మమే నీవుగా నుండగా, అజ్ఞానవశమువలన నీవు నిజస్థితినిదెలియజాలక, అంతఃకరణ తాదాత్మ్యాధ్యాసవలన, దేహాదులయందు అహమనెడి భ్రమయున్ను, గృహాదులయందు మమత్వభ్రమయున్ను నీకు గలుగుటచేత నీకీదుఃఖము గలిగినది. దీపాదులచేత సర్పముగా తోచినదానిని పరీక్షించుటవలన నదిసర్పము కాదు రజ్జువని తెలిసికొనిన పిమ్మట సర్పభయనివృత్తియైనటుల, గురుముఖతః వేదాంతశాస్త్రశ్రవణము జేసి ఆ వినినదానిని యుక్తులచేత జక్కగ మననము చేసి సంశయములనెల్ల నె

డబాసి చిత్తైకాగ్రతతో నిధిధ్యాసచేసి స్వానుభవముచేత నీవే ఆపరబ్రహ్మమని దెలిసికొనిన పిమ్మట నీకీ దుఃఖనివృత్తియగును. మరల నిట్టి దుఃఖ ప్రదమగు జన్మ మెప్పటికిని గలుగకుండ శాశ్వత సుఖము నొందెదవు.

2 ప్రశ్న:—అద్వితీయ శుద్ధపరబ్రహ్మమునందు అనేక నామరూపములుగల జగత్తెటుల గలిగెను?

సమాధానము:—అద్వితీయ శుద్ధపరబ్రహ్మమందు, అనాది కల్పితమైన ప్రకృతియే, శుద్ధసత్వగుణయుక్తమైన మాయఅనియు, మలిన సత్వగుణయుక్తమైన అవిద్య అనియు, తమోగుణయుక్తమైన తమః ప్రధానప్రకృతియనియు వ్యవహరింపబడుచున్నది. ఆమాయయందు ప్రతిబింబించిన బ్రహ్మమునే సర్వజ్ఞత్వాదిగుణములుగల యీశ్వరుడనియు, అవిద్యయందు ప్రతిబింబించిన బ్రహ్మమునే కించిద్జ్ఞత్వాదిగుణములుగల జీవుడనియు వాడెదరు. అందు సర్వాంతర్యామిత్వముచేత నీశ్వరుడొక్కడగుచున్నాడు. పరిచ్ఛిన్నోపాధులలో నుండుటచేత జీవులనేకులగుచున్నారు.

సృష్టికి పూర్వము కర్మసహితమైన జీవులు తమ యుపాధులగు అవిద్యతో గూడి మాయయందు లీనమైనందున ఆమాయ బ్రహ్మయందు ఛాయాపురుషరూపముగ అభేదముగానుండుటచేత నాపరబ్రహ్మమును, సజాతీయ విజాతీయ స్వ

గతభేదశూన్యమగు అద్వితీయ సచ్చిదానందమని సిద్ధాంతీక రింపబడినది. జీవులయొక్క కర్మ పరిపక్వమువలన బ్రహ్మము నకు తా ననేక రూపులగుటకు సంకల్పము పుట్టగానే తమః ప్రధానప్రకృతివలన ఆకాశవాయుతేజోజలపృథ్వ్యులను పం చమహాభూతములు పుట్టె. ఆ పంచమహాభూతములు సమష్టి వ్యష్టిరూపములతో సూక్ష్మసృష్టిగానుండెను. పిమ్మట నీశ్వ రేచ్ఛవలన నీ పంచమహాభూతములు పంచీకరణమై సమష్టివ్య ష్టిరూప స్థూలసృష్టి అయ్యెను. అపుడు సమష్టి స్థూలసూక్ష్మ కారణ ప్రపంచాభిమాని యీశ్వరుడాయెను. వ్యష్టిస్థూలసూ క్ష్మకారణ ప్రపంచాభిమాని జీవుడాయెను, ఈ తీరున సచ్చి దానందస్వరూప అద్వితీయ శుద్ధపరబ్రహ్మమునందు, ప్రకృతి మాయ, అవిద్య, ఈశ్వరుడు, జీవుడు మొదలగునవియన్నియు నారోపింపబడినవి. ఆరోపమనుటచేత వస్తుతః లేనివేయని తెలి యనగును.

అయితే నాశుద్ధబ్రహ్మమునందీయారోపమెపుడు యెం దుకు గలిగెనని అందరకు శంకపుట్టునుగాని ఆశంకను దీర్చు టకు శాస్త్రములును, గురువును సమర్థులుగాకుండుటచేత, కా లిపోవుచున్న యింటిలోనున్న పురుషుడు ఆయింటికి యెపుడు యెవరివల్ల యెందుకు అగ్ని సంభవించెనని యోచించుచూ ఉ పేక్షించుటకంటె నాయగ్నిని వెంటనే చల్లార్చుకొనుట శ్రే యస్కరమైనటుల, ఆబ్రహ్మమునందీ యారోపమెపుడెందుకు

గలిగెనని విచారించుచు నుపేక్షించుటకంటె, యీఆరోపణ నివృత్తియై నాకీదుఃఖమెటుల పోయి శాశ్వతసుఖమెటుల గలుగునని విచారణచేయుట బుద్ధిమంతుని లక్షణమును కర్తవ్యమును యని పునఃప్రశ్నకవకాశములేకుండ నొక సమాధానము చెప్పెదరు. ఈ సమాధానము సంశయాత్ములకంతగా తృప్తిగా నుండదు. వారి సంశయమును భగవంతుడే కాలవశమున దీర్చుగాత.

3 ప్రశ్న :—పరబ్రహ్మ ధర్మములేవి?

సమాధానము.—దేహత్రయవిలక్షణత్వము, అవస్థాత్రయసాక్షిత్వము, పంచకోశవిలక్షణత్వము, చతుర్వింశతితత్వాతీతత్వము, సచ్చిదానందరూపము ఇవి బ్రహ్మధర్మములు.

4 ప్రశ్న :—ప్రపంచధర్మములేవి?

సమాధానము.—దేహత్రయము, అవస్థాత్రయము, పంచకోశములు, చతుర్వింశతి తత్వములు, అనృతజడదుఃఖాత్మకము- ఇవి ప్రపంచధర్మములు.

5 ప్రశ్న :—ఈశ్వరధర్మములేమి?

సమాధానము.—ఈశ్వరునికి, అవ్యాకృతమాయ దేశము, ఉత్పత్తిస్థితిప్రళయములు కాలము, సత్వరజస్తమోగుణములు వస్తువులు, విరాట్ హిరణ్యగర్భఅవ్యాకృతములు శరీర

ములు, వైశ్వానరసూత్రాత్మఅంతర్యాములు అభిమానులు, ఒక్కటే జీవరూపమున అనేకమై ప్రవేశించుట యనే సృష్టి కార్యము, సర్వజ్ఞత్వ, సర్వేశ్వరత్వ, సర్వాంతర్యామిత్వములు, ఏకం, స్వాధీనము సమర్థత- ఇవి ఈశ్వర ధర్మములు.

ప్రశ్న :—జీవధర్మములేవి?

సమాధానము.—జీవునికి, చక్షుఃకంఠహృదయములు దేశము, జాగ్రత్స్వప్నసుషుప్తులు కాలము, స్థూలసూక్ష్మకారణదేహములు వస్తువులు శరీరములు, విశ్వతైజసప్రాజ్ఞులు అభిమానులు, జాగ్రత్తు మొదలు మోక్షపర్యంతముండెడి సంసారముకార్యము,అల్పశక్తి, కించిత్జ్ఞత్వము, పరిచ్ఛిన్నత్వము, నానాత్వము, పరాధీనత, అసమర్థత, అపరోక్షత, అవిద్యోపాధి ఇవి జీవధర్మములు.

7 ప్రశ్న:—ఇట్టుల బ్రహ్మము, ప్రపంచము, ఈశ్వరుడు, జీవుడు వీరియొక్క ధర్మములు విరుద్ధములుగనుండగా వీరియందు పరస్పరాధ్యాస యెట్లులపుట్టెను? మరియు నిస్సంగుడును, నిర్వికారుండును, నిష్క్రియుండును, సచ్చిదానందస్వరూపుండును, సర్వజ్ఞుండును, సర్వవ్యాపకుండును అగు పరబ్రహ్మ నేనైనపక్షమందు తద్విరుద్ధధర్మములకు దేహదారాది సంగంబును, కామాదివికారంబును, కర్తృత్వాద్యభిమానమును, దుఃఖమును, కించిద్జ్ఞత్వమును, పరిచ్ఛిన్నమును, నానాటుల ఘటించెను?

సమాధానము.—విచారణాభావమువలన, స్థాణువునందుపురుషభ్రాంతియు, ఎండమావులందు జలభ్రాంతియు, ఆకాశమందు నీలత్వభ్రాంతియు, దర్పణమందు నగరభ్రాంతియు, జలమందు వృక్షభ్రాంతియు గలిగినటుల నీ అజ్ఞానవిశేషమువలన నీకిట్టి విరుద్ధధర్మములతోగూడిన భిన్నభ్రాంతియు పరస్పర అధ్యాసయు గలిగినది.

8 ప్రశ్న:—భ్రాంతి అననేమి? భ్రాంతిఎన్నివిధములు? అవియేవి? ఆభ్రాంతి నివృత్తి యెటులగును?

సమాధానములు:—భ్రాంతి అనగా కల్పితము. ఎట్లనగా :—శుక్తిరజత దృష్టాంతములో మందాంధకారదోషమువలన శుక్తి అని తెలియక రజతముగాగాని, అభ్రకముగాగాని, కాగితముగాగాని తోచినపుడు, కనుపడే రూపాదిగుణములు, శుక్తి అని తెలిసినతరువాత నశించుటచేత శుక్తియందులేని ఆరూపాది గుణములు కల్పితములగుటచేత అట్టి జ్ఞానమే భ్రాంతి అనబడును.

భ్రాంతి అయిదువిధములు.-(1) భేదభ్రాంతి, కర్తృత్వ భోక్తృత్వభ్రాంతి (3) సంగభ్రాంతి (4) వికారభ్రాంతి (5) జగత్సత్యత్వభ్రాంతి.

(1) భేదభ్రాంతి అనగా :—

జీవేశ్వర భేదము, జీవపరస్పర భేదము, జీవజడ భేదము,

జడపరస్పర భేదము, జడయీశ్వర భేదము. ఈ భ్రాంతులన్నియు బింబప్రతిబింబ దృష్టాంతమువలన నివృత్తిఅగును. ఎట్లనగా:- దర్పణమందు ప్రతిబింబించుముఖము దర్పణమందు లేదు. అద్దమునుచూచే నిమిత్తము నేత్రములద్వారా బయలు వెడలిన వృత్తి అద్దము పర్యంతము వెళ్ళి వెనుకకు తిరిగి ముఖమునే చూచుచున్నది. అందువలన అద్దములో కనుపడే ప్రతిబింబము తన ముఖముకంటె భిన్నము కానందున ప్రతిబింబము సత్యమే గాని మిథ్యకాదు. అయితే ప్రతిబింబమందు కనుబడే ధర్మములు (1) బింబముకంటె వేరు (2) అద్దమందువుండుట (3) బింబమువలె గాక వ్యత్యస్తముగా నుండుట మొదలగు ధర్మములున్ను, యీ ధర్మములున్నటులతోచే జ్ఞానమున్ను భ్రాంతిఅగును. ఈ భ్రాంతి నివృత్తిఅయినచో బింబప్రతిబింబములు సర్వదా అభిన్నములనే నిశ్చయమగును. అటులనే శుద్ధబ్రహ్మము అవిద్యయందు ప్రతిబింబించి జీవరూపమున ప్రకాశించుచున్నది. అందువలన శుద్ధబ్రహ్మమునకును జీవునకును అభేదమే. అయితే మాయాబలముచేత జీవధర్మములగు అల్పజ్ఞత్వము, అల్పశక్తిత్వము, పరిచ్ఛిన్నత్వము, నానాత్వము మొదలగు ధర్మములున్ను యీధర్మములున్నటులతోచే జ్ఞానమున్ను మాత్రము భ్రాంతిఅగును. ఈభ్రాంతి కల్పితమని తెలిసిన తరువాత జీవబ్రహ్మలకు అభేదమనే నిశ్చయము కలుగును.

(2) కర్తృత్వ భోక్తృత్వభ్రాంతి:—

రక్తవస్త్రముమీదనుంచిన స్ఫటికము ఎఱ్ఱగా కనుపడును. ఆ రక్తవస్త్రముమీదినుండి తీసినతరువాత స్ఫటికము సహజమైన తెల్లని వర్ణముగానే యుండును గాన ఆ యెఱుపు వర్ణము వస్త్రసంబంధిగాని స్ఫటిక సంబంధికాదు. రక్తవస్త్ర సంయోగముచేత స్ఫటికమునకా రక్తవర్ణము కలిగినటుల దెలియగానే స్ఫటికమందలి రక్తవర్ణభ్రాంతి నివృత్తియగును. అటులనే అంతఃకరణతాదాత్మ్య సంబంధముచేత అంతఃకరణ ధర్మములైన కర్తృత్వభోక్తృత్వాది గుణములు ఆత్మయం దారోపింపబడినవి. అంతఃకరణ సంబంధముకలిగియున్న జాగ్రత్స్వప్నావస్థలయందీ కర్తృత్వభోక్తృత్వాది ధర్మములాత్మయం దారోపింపబడుచున్నవిగాని అంతఃకరణసంబంధములేని సుషుప్త్యవస్థయందీ కర్తృత్వభోక్తృత్వాది ధర్మములు ఆత్మయందు గనుపడుటలేదు. గావున కర్తృత్వభోక్తృత్వాది ధర్మములు అంతఃకరణ సంబంధమైనవిగాని ఆత్మధర్మములు కావని నిశ్చయమగుచున్నది.

(3) సంగభ్రాంతి:—

ఘటోపాధియందుండిన ఆకాశము ఘటాకాశ మనబడును. ఆ యాకాశము ఘటము ననుసరించియె యుండును. గాని ఆకాశము నిస్సంగము- అఖండమగుటవలన ఘటధర్మములైన ఉత్పత్తి లయములు, గమనాగమనములు, ఆకాశమున కెంత

మాత్రము లేవు. ఘటసంబంధముచేత నీధర్మము లాకాశమం దున్నవనుట భ్రాంతియె గాని నిజముగాదు. అటులనే దేహో పాధియందుండిన ఆత్మను జీవుడనబడును. ఆయాత్మదేహము న నుసరించియుండును. ఆత్మనిస్సంగుడగుటవలన దేహధర్మములై న జననమరణములు ఆత్మయందెంతమాత్రము లేవు. దేహసం బంధముచేత ఆత్మయందున్నటుల భ్రాంతియెగానినిజముకాదు. మరియు పంచమహాభూతములతో నేర్పడిన నీదేహము దృశ్య మగుటవల్లను, ఆత్మ ద్రష్టయగుటవలనను, దేహముకంటె భిన్న మైన ఆత్మ, నేనె దేహమనుకొనుట భ్రాంతిగాని నిజముకాదు. అటులనే దేహసంబంధమైన స్త్రీపుత్ర గృహాదులయందు గలి గే మమతయున్న భ్రాంతేగాని నిజముకాదు.

(4) వికారభ్రాంతి :—

చీకటిలోనున్న త్రాటినిచూచే నిమిత్తము నేత్రముల ద్వారా బయలువెడలిన అంతఃకరణవృత్తి అంధకారదోషము చేత రజ్జువని తెలిసికోలేక రజ్జు ఉపాధచైతన్యము నాశ్రయించి యున్న అంతఃకరణరూపమైన మూలావిద్యక్షోభజెంది సర్పవి కారమునుబొంది పాలయొక్క పరిణామమె పెరుగైనటుల అ విద్యాపరిణామమె సర్పమైనది. రజ్జూపాధి చైతన్యమునకు వి వర్తమైనదిగాని వికారము కలుగలేదు. అటులనే బ్రహ్మచై తన్యము నాశ్రయించియున్న మూలావిద్య ప్రారబ్ధవిశేషము చేత క్షోభచెంది జడచైతన్యమైన ప్రపంచరూపవికారమును

బొంది ప్రపంచముగా భ్రమకలిగించినది. ఈ ప్రపంచము అవిద్యయొక్క పరిణామమైనది. అధిష్ఠానమైన బ్రహ్మ చైతన్యమునకు వివర్తమైనదిగాని వికారము గలుగలేదు.

(5) జగత్సత్యత్వభ్రాంతి :—

సువర్ణముయొక్క కార్యమే కుండలములగుటవలన సువర్ణమునకును, కుండలములకును గల సంబంధము కార్యకారణసంబంధమనబడును. ఈ కార్యకారణ సంబంధమువలన రెంటికిని భేదము కనుపడుచున్నను సువర్ణముకంటెకుండలములు భేదముకాదు. సువర్ణమందు కల్పించబడిన కుండల సంబంధమైన నామరూపములు మిథ్యఅగుచున్నవికాని వాస్తవముకాదు. అటులనే బ్రహ్మమునకును జగత్తునకును కార్యకారణభేదము కనుపడుచున్నను బ్రహ్మకంటె జగత్తుభిన్నముకాదు. అయితే అస్తిభాతిప్రియములనే సచ్చిదానందస్వరూపలక్షణములుగల శుద్ధబ్రహ్మమునందు కల్పింపబడిన జగత్సంబంధమైన నామ రూపములు మాత్రము మిథ్య అగుచున్నవిగాని వాస్తవముకాదు.

ప్రశ్న :—నే నెవడను?

సమాధానము :—స్థూలసూక్ష్మకారణముల నెడి శరీరత్రయముకంటెను, జాగ్రత్స్వప్న సుషుప్తుల నెడు అవస్థాత్రయముకంటెను, అన్నమయ, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమ

యు, ఆనందమయములనెడి కోశ పంచకముకంటెను, జ్ఞానేం ద్రియపంచకము, కర్మేంద్రియ పంచకము, ప్రాణవాయుపంచ కము, శబ్దాదివిషయపంచకము, అంతఃకరణచతుష్టయములనె డు చతుర్వింశతి తత్త్వములకంటెను వేరై వీటికన్నిటికి సాక్షి గానున్నట్టి బ్రహ్మమేనీవు.

ప్రశ్న :—వీటి అన్నిటికంటె వేరని తెలిసికొనుటకు శా స్త్రప్రమాణమును, పరమాప్తగురువులగుమీ వాక్యప్రమాణ మును మాత్రమేనా? నాకుగూడ అనుభవముచేత తెలియునా?

సమాధానము:—శాస్త్రానుగుణ్య వాక్యములే నేను చెప్పెదనుగాని శాస్త్రవిరుద్ధమెన్నటికిని జెప్పను. శాస్త్రము ను, గురువాక్యమును అనుభవము ననుసరించియే యుండును. ఒకవేళనీ అనుభవమునకు వేరుగా నున్నటులతోచినయడల నీ విచారణాలోపముచేత క్రమమైన అనుభవము నీకు గలుగలే దని తెలిసికొని బాగుగ విచారించవలసినదేగాని శాస్త్రముల యందును, గురువాక్యమునందును సంశయబుద్ధిగలుగకూడదు. అటులనే శరీరాదులకంటె నీవు వేరనువిషయమందు కూడా నీయనుభవమునే దృష్టాంతదార్ష్టాంతములచేత విచారించుకుని స్థిరపరచుకొనవలెను.

ప్రశ్న !—అటులైన వీటికంటె నేను వేరని తెలిసికొను టయెటు?

సమాధానము:—పృథివ్యాది పంచభూతములు పంచీకరణానుసార మొకదానితో నొకటి సమ్మేళనమై యిరువది యైదు తత్వములతో గూడినది స్థూలశరీరము. అందు ఆకాశమితరభూతములతో సమ్మేళనముగుటచేత బుట్టిన కామక్రోధశోకమోహభయములను గుణములు నాయందుగలగాలమును నే నెరుగుదును. ఆగుణములు నాయందులేనికాలమును నేనెరుగుదును. అందువలన ఆగుణములు నేను కాను. అవి ఆకాశసంబంధమైన గుణములగుటవలన ఆగుణములు నావికావు. వానిని ఘటాదులనువలె ద్రష్టనుగానుండి చూచుచున్నాను. అని ప్రతిమనుష్యుడు స్వానుభవముచేతనె తెలిసికొనవచ్చును. ఈ విధముననే వాయు సమ్మేళనమువలనబుట్టిన ప్రసారణ, ధావన, చలన, కంపన, ఆకుంచనకర్మములున్ను, తేజోసమ్మేళనమువలన పుట్టిన క్షుధా, తృష్ణ, నిద్ర, ఆలస్య, కాంతులను ధర్మములున్ను జలసమ్మేళనమువలన పుట్టినలాల, మూత్ర, శుక్ల, రుధిర, స్వేదపదార్థములును పృథివీసమ్మేళనమునపుట్టిన అస్థి, మాంస, త్వక్, నాడీ రోమపదార్థములున్ను నాయందున్నకాలమును, అభివృద్ధినొందినకాలమును, నశించినకాలమును నేనెరుగుదును. అందువలన ఆధర్మములు నేనుకాను. మరియు నాధర్మములు వాయ్వాదిభూతసంబంధములగుటచేత ఆగుణములు నావికావు. వాని నన్నిటిని ఘటాదులనువలె ద్రష్టగానుండి చూచుచున్నాను. కాబట్టి పంచభూతసంబంధ

మైన స్థూలశరీరము నేనుకాదు. అందువలన యీస్థూలశరీర సంబంధమైన నామ, జాతి, వర్ణ, ఆశ్రమ, సంబంధ, పరిణామ, జన్మ మరణాది ధర్మములు నేనుకాను. ఈ ధర్మములు స్థూల శరీర ధర్మములగుటవలన నావిన్నికావు. నేను వీటికంటె విల క్షణుడను అని నీవు స్వానుభవమువలన కూడా తెలిసికొన గలవు.

ఇటులనే అపంచీకృతమహాభూతసంబంధమైన పంచప్రా ణవాయువులును, పంచజ్ఞానేంద్రియములును, పంచకర్మేంద్రి యములును, మనోబుద్ధులును చేరినైన సూక్ష్మదేహము నేను కాను నాదికాదు. మరియు కారణశరీరమనగా అజ్ఞానము. అజ్ఞానము జాగ్రత్స్వప్న సుషుప్తులను మూడవస్థలయందు న్నది. యెట్లనిన:—జాగ్రదవస్థయందు నేను బ్రహ్మనెరుగను. నేను ఇది యెరుగను. నేను అదియెరుగను అనునదె అజ్ఞాన ము. స్వప్నావస్థయందు నాకు బాగా జ్ఞానములేదు. తెలి యదు అనునదే అజ్ఞానము. సుషుప్త్యవస్థయందు నేనేమి యె రుగననునదే అజ్ఞానము. కాబట్టి అజ్ఞానము కారణశరీరసంబం ధగాని నాదికాదు. ఈ అజ్ఞానముకంటె భిన్నుడను అని స్వాను భవమువలనకూడా దెలిసికొనవచ్చును. మరియు జాగ్రత్స్వప్న సుషుప్తులనెడు మూడు అవస్థలును నేనుకాను. నావికావు. వాటికంటెవిలక్షణుడను. యట్లంటె:—దీపమున్న యొక నాటక శాలలో రాజు, మన్త్రి, నౌకర్లు, నాయకి, వాద్యములు, సభా

సగులు మొదలగు అందరును ప్రవేశించిరి. వారు రాకపూర్వము, వారువచ్చికూర్చొనిన తరువాతను, వారచటినుండి లేచి వెళ్ళినతరువాతను ఆదీపముండియె వున్నది.

అటులనే దీపమువలె ప్రకాశరూపమైన నేనున్నటువంటినాటకశాల అనే స్థూలదేహములో, చిదాభాసుడనే రాజున్ను, మనసుఅనే మంత్రియున్ను, బుద్ధిఅనే నాయకియున్ను, పంచప్రాణములనే నౌకర్లున్ను, దశేంద్రియములనే వాద్యములున్ను, శబ్దాదివిషయములనే సభాసదులున్ను ప్రవేశించి కొంతకాలము వ్యవహరించిన కాలమే జాగ్రదవస్థయును స్వప్నావస్థయునగును. ఈ రెండవస్థలయందును దీపమువలె ప్రకాశించుచున్న నేనుండియేయున్నాను. రాజు మొదలగు వారందరి వ్యవహారములేని కాలమే సుషుప్తి అవస్థఅనబడును. ఈ సుషుప్తిఅవస్థయందును నేనుండబట్టియే ఆఅనుభవమును నిద్రలేచిన తరువాత చెప్పుచున్నాను. ఇంద్రియముల యొక్కయు, అంతఃకరణముయొక్కయు సహాయముచేత నేను జాగ్రదవస్థయందు ప్రకాశించుచు ఆజాగ్రదవస్థను నేనుగుర్తెరుగుచున్నాను. ఇంద్రియములు లేకుండా కేవల అంతఃకరణ సహాయముచేతనే స్వప్నావస్థయందును నేనుప్రకాశించుచు ఆస్వప్నావస్థను నేనుగుర్తెరుగుచున్నాను. ఇంద్రియములయొక్కయు, అంతఃకరణముయొక్కయు సహాయము లేకుండా సుషుప్తిఅవస్థయందును నేను ప్రకాశించుచు ఆసుషుప్త్యవస్థను నేను గుర్తెరుగుచు

న్నాను. ఈ కారణములచేత నేను అవస్థాత్రయములకంటె విలక్షణుడనని స్వానుభవమువలననే తెలిసికొనవచ్చునుగదా.

ప్రశ్న :—మోక్షమనగా నేమి?

సమాధానము :—కార్యసహిత అజ్ఞానరూపబంధనివృత్తియు, పరమానందరూప బ్రహ్మప్రాప్తియు మోక్ష మన బడును.

ప్రశ్న :—సాక్షాన్మోక్షసాధన మేది?

సమాధానం:—జీవబ్రహ్మైక్యరూప అపరోక్షజ్ఞానము.

ప్రశ్న :—జీవబ్రహ్మైక్యజ్ఞాన మెట్లుగలుగును?

సమాధానము:—తత్త్వమస్యాది మహావాక్యార్థబోధ వలన గలుగును.

ప్రశ్న :—తత్పదమున నేమిబోధయగును?

సమాధానము :—మాయ-మాయాప్రతిబింబిత చిదాభాసుడు, మాయాధిష్ఠాన బ్రహ్మముచేరి యీశ్వరుడను పేరుతో తత్పదవాచ్యార్థబోధయగును. అప్పుడీదలిమాయను, మాయాప్రతిబింబిత చిదాభాసుని వదలివేయుగా మిగిలిన మాయాధిష్ఠానమై యీశ్వరసాక్షియగు శుద్ధబ్రహ్మమే తత్పదల క్ష్యార్థ మని బోధయగును.

MADRAS.

ప్రశ్న:—త్వంపదమన నేమిబోధయగును?

సమాధానము:—అవిద్యయు అవిద్యాప్రతిబింబితచిదాభాసుడు, అవిద్యాధిష్ఠానమగు కూటస్థచైతన్యము. ఈమూడునుచేర్చి జీవుడనుపేరుతో త్వంపదవాచ్యార్థబోధయగును. ఇందులోగూడ అవిద్యను, అవిద్యాప్రతిబింబిత చిదాభాసునితీసివేయగా శేషించిన జీవసాక్షియగు కూటస్థచైతన్యబ్రహ్మమే త్వంపద లక్ష్యార్థమని బోధయగును.

ప్రశ్న:—తత్పద, త్వంపదముల కైక్యము గలుగును?

సమాధానము:—తత్పదవాచ్యార్థమగు యీశ్వరాంశను, త్వంపదవాచ్యార్థమగు జీవాంశను పరిత్యజించి, తత్పదలక్ష్యార్థమగు శుద్ధబ్రహ్మమును, త్వంపదలక్ష్యార్థమగు కూటస్థచైతన్యశుద్ధబ్రహ్మమును ఒక్కటియగుటవలన తత్పద, త్వంపదముల కైక్యముసూచించుచున్నందున తత్వమసివాక్యబోధవలన శివబ్రహ్మైక్య జ్ఞానముగలుగును.

ప్రశ్న:—ఈజన్మములో బాల్యమునుండియువిధ్యుక్తమైన ఆశ్రమధర్మములను, తత్సంబంధమైన సత్కర్మములను యథావిధిగ ననుష్ఠించని ముముక్షువునకు సద్గతిగలుగుటెట్లు?

సమాధానము:—ప్రాణోత్క్రమణకాలమందు ప్ర

హించు అత్యాతుర సన్యాసమెటుల సంపూర్ణ ఫలదాయక మగునో అటులనే చతుర్విధ ఆశ్రమధర్మములను తత్సంబంధ మైన సత్కర్మములను అనుష్ఠించజాలకున్నట్టియు తర్కవ్యాక రణపూర్వమీమాంసాది శాస్త్రపూర్వకమైన వేదాంతశాస్త్ర శ్రవణమననిదిధ్యాసనాదులు చేయగల పాండిత్యములేనట్టి యు ముముక్షువు త్రికరణశుద్ధిగా వైరాగ్యము నొందినతరువాత శ్రీశంకర భగవత్పాదాచార్యస్వాములవారిచే రచియింపబడిన బ్రహ్మానుచింతనమును పఠించుచు, అందుసంపుటిచేయబడిన బ్రహ్మైవాహం- నసంసారీ- ముక్తోహం- అనువాక్యములను శ్వాసోశ్వాసలవలె మరణపర్యంతము సర్వదా స్మరించుచుండిన దప్పక అపరోక్షసాక్షాత్కారరూప బ్రహ్మప్రాప్తి గలుగునని శ్రీశృంగేరీ శ్రీజగద్గురువులగు శ్రీసచ్చిదానంద శివాభినవనృసిం హభారతీస్వాములవా రుపదేశించిన విధమునట్టి ముముక్షువు నకైనను దప్పకముక్తి గలుగును.

ప్రశ్న :—ఈజీవబ్రహ్మైక్యజ్ఞానమువలన దుఃఖ నివృత్తియెట్లగును?

సమాధానము:-ఇదివరలో జేయబడిన తత్వమసివాక్యార్థవిచారణవలన మాయాఅవిద్యా నివృత్తియు, తత్కార్య సహితప్రకృతినివృత్తియు, పిదపప్రకృతికిని, బ్రహ్మకునుగలద నిశోచే సంబంధనివృత్తియు, పిమ్మటజీవేశ్వరభేదభావనివృత్తి యు, తరువాత కర్తృత్వభోక్తృత్వ బాధనివృత్తియుగలిగి

తుదకు దుఃఖనివృత్తియగును.

ప్రశ్న:—అటులజీవబ్రహ్మైక్య నిశ్చయజ్ఞానముగలిగిన జ్ఞానియొక్క ప్రవర్తన మెట్లుండును?

సమాధానము:—నిర్మమత్వప్రకరణమందలి పరమ వైరాగ్యలక్షణానుసారముగ కేవల ప్రాణధారణకు ముఖ్యావసరమైన క్షుత్పిపాసల కప్పటికప్పుడవసరమైనంతవరకే యాదృచ్ఛికముగా లభించినంతటిలోనే తృప్తినొంది సమస్తప్రపంచవ్యవహారములను త్రికరణశుద్ధిగా వదలి సర్వదా నిర్వికల్ప సమాధిలోనుండి బ్రహ్మానందానుభవమునొందుచుండును. ఇట్టిస్థితి అత్యుత్కృష్టమని తెలియనగును. అటులగాక మరియే పూర్వజన్మమందలి కర్మఫలబలముచేతనైనా విడువబడిన బాణమువలె శరీరపతనపర్యంతము ప్రపంచవ్యవహార ప్రవృత్తి యందే యుండవలసి వచ్చే జ్ఞానివిషయములో అట్టి జ్ఞాని యెల్లపుడు మమకారరహితుడై నాటకమందలి పాత్రములు ఆనాటకసంబంధమైన హరిశ్చంద్రాది వేషములు ధరించి, ఆవేషోచిత లీలలను జరుపుచుండియు, తనయొక్క నిజనామరూప స్థితులను గుర్తెరిగియుండి లోకవినోదార్థమా నాటకమాడుచున్నట్లు, తాను నిర్వికార చైతన్యపరబ్రహ్మమేగాని, నామరూపాత్మకమైన జీవుడనుగానని యిదివరలో దృఢజేసిన అవిచ్ఛిన్నభావనచేత కృతనిశ్చయుండై

దాఁజేయు కృత్యములందు దనకు కర్తృత్వభోక్తృత్వములు లేకపోవుటచేత నాకర్మఫలముల దాననుభవించనని నిశ్చయమైనందున నందలి సుఖదుఃఖములకు భ్రమించక తానునిర్లేపుడై వర్తించుచూ సర్వదా బ్రహ్మానందమగ్నుడై యానందించుచుండును. అయితే యీయుభయవిధ ముక్తులలో నెవరు శ్రేష్ఠులను శంకపుట్టును. ముక్తివిషయమున నుభయులు సమానులేయైనను, ప్రపంచవ్యవహార నివృత్తియందుండినవారికి సర్వదా సుఖప్రతీతియు, ప్రపంచవ్యవహార ప్రవృత్తియందుండువానికి దుఃఖప్రతీతియు గలుగుచుండును. కావున ప్రవృత్తియందున్నవాని కంటె నివృత్తి యందుండినవారే శ్రేష్ఠులని నానిశ్చితాభిప్రాయమగుటచేత, నేనికముందట్టి నివృత్తి పదవినొంది శరీర పాతపర్యంతము నేకాంతముననుండి సర్వదా బ్రహ్మానంద సుఖము ననుభవించుచూ అస్మద్గురు పుంగవులు నాకొసంగిన యోగపట్టమును సార్థకపరచుకొన దృఢనిశ్చయుండనై పరమార్థవిషయమున నాకుగల నమ్మకమును, నా స్వానుభవమును మీయుపయోగార్థము మీకోరిక చొప్పున నీ చిన్నిగ్రంథమును సంగ్రహముగ వ్రాసితిని. సర్వే జనాస్సుఖినోభవంతు.

శ్రేయోభిలాషి,
శ్రీబ్రహ్మానంద సరస్వతీ స్వామి,
శ్రీదత్తాత్రేయమఠం, నెల్లూరు.